# కార్మికుల హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టిన ప్రధాని మోడీ

### సిరికొండలో “జాతీయ సార్వత్రిక సమ్మె” నోటీస్ ఇచ్చిన కార్మికులు.

### పోరాడితేనే హక్కులు సాధన

### టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్

సిరికొండ, బతుకమ్మ:ప్రధాని మోడీ కార్మికుల హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టాడని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి తేనే హక్కులు సాధించుకుంటాం అని ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో పిబ్రవరి 12న జాతీయ కార్మిక, కర్శక, ప్రజాసంఘాలు తలపెట్టిన “జాతీయ సార్వాత్రిక సమ్మె” సబంధించిన సమ్మె నోటీస్ను శుక్రవారం కార్మికులు ఎం పీ ఓ తారచంద్ కు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీల ముందు సాగిలపడి దేశంలోని శ్రమజీవులను బలిపశువులు చేస్తుందన్నారు. ప్రధాని మోడీ మత రాజకీయాలను చేస్తూ దేశమును శ్రమజీవులను కట్టు బానిసలుగా మార్చే కుట్రకు కోరుకుంటున్నారన్నారు. అందుకే కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రధాని మోడి తీరుకు నిరసనగా జాతీయస్థాయి సార్వత్రిక సమ్మెను చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. కేంద్రం ఇప్పటికైనా కళ్ళు తెరిచి కార్మికుల,కర్షకుల పొట్టగొట్టే పనులు మానుకోవాలి అన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఆయనకు తగిన బుద్ధి చెప్పాల్సివస్తుంది అని ఆయన హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో టియుసియు నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సహాయకార్యదర్శి ఎం అనీస్, జిల్లా నాయకులు, ఎస్ కిశోర్, సిరికొండ మండల అధ్యక్షులు కే రాజన్న, మండల నాయకులు, శంకర్, బాలకిషన్, సలీం, గ్రామపంచాయతీ కార్మికులు, కాశిరం, సుధాకర్, నరేష్. తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష గెలుపే మార్గం

### సీపీఎం అభ్యర్థి బెజగం సుజాతకు మద్దతు ప్రకటించిన ఆర్ఎస్పీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : వామపక్ష పార్టీలు బలపరిచిన సీపీఎం అభ్యర్థి బెజగం సుజాతని గెలిపిస్తేనే 11వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన పునాది పడుతుందని ఆర్ఎస్పీ జిల్లా కన్వీనర్ కటారి రాములు అన్నారు. 11వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. మురికి కాలువలు, మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ అధికార పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూపోరాటం ద్వారా ఇండ్ల స్థలాలు సాధించిన లబ్ధిదారులందరికీ పట్టాలు అందించాలంటే వామపక్ష అభ్యర్థి విజయం అవసరమని స్పష్టం చేశారు. ప్రజలు బూర్జువా, మతోన్మాద పార్టీల ప్రలోభాలకు లోనుకాకుండా, కులం--మతం పేరుతో రాజకీయాలు చేసే శక్తులకు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ప్రజల మధ్య నిరంతరం ఉంటూ, వారి సమస్యలపై ప్రభుత్వంతో పోరాడే నాయకత్వాన్నే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో సీపీఎం నాయకులు యశోద, లక్ష్మీబాయి, అన్నపూర్ణ బాయ్, సారిక, సుందర్ బాయ్, సునీత, రజియా, ఆర్ఎస్పీ నాయకులు బోడా అనిల్, పిట్ల నరేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నా నగర అభివృద్ధి చేయలేరు

### నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : బిజెపి, కాంగ్రెస్ ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయలేరని నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట లో 20,21 డివిజన్ లో శుక్రవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి పార్టీ అధికారంలో లేదని చెప్పిన అర్బన్ ఎమ్మెల్యే, ఇప్పుడు మేయర్ ని గెలిపించాలని చెప్తున్నాడని, మేయర్ గెలిస్తే అధికారం వస్తదా అని ప్రశ్నించారు. రెండున్నర సంవత్సర కాలంలో ఇప్పటివరకు నగరంలో చేసింది ఏమీ లేదని, రెండున్నర సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. నా మీద, కేసీఆర్ మీద కోపం కొద్దీ నన్ను ఓడించలేదని, రేవంత్ రెడ్డి జూట మాటలు నమ్మి మోసపోయి వారికి ఓటేశారని పేర్కొన్నారు. కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తా అని చెప్పాడని, సిలిండర్ ఫ్రీ ఇస్తానని చెప్పాడని, ఇలాంటి మాటలకు నమ్మి మోసపోయారని అన్నారు. ఎల్లమ్మ గుట్టలో ఇంత మంచిగా రోడ్లు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు.నిజామాబాద్ నగరంలో బిజెపి ఎమ్మెల్యే ఫెయిల్ మా ప్రభుత్వంలో ప్రజల భద్రతలను కాపాడుకున్నామని, ఏ జాతర వచ్చిన, గణేష్ నిమజ్జనం వచ్చిన కుల మతాలను కూర్చోబెట్టి మాట్లాడినమని, నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఇప్పుడున్న ఎమ్మెల్యేకు గల్లీ గల్లీలో దుకాణాలు ఉన్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ది దారులకు వధూవరులకు బట్టలు సొంతంగా నా డబ్బుతో నేను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కేసీఆర్ రూ. 200 పెన్షన్ 2000 చేస్తే .. రేవంత్ రెడ్డి రూ. 4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాడని, రూ. 2000 పెన్షన్ ఇస్తే కెసిఆర్ కి ఓటు వేయండి, రూ. 4000 పెన్షన్ ఇస్తే రేవంత్ రెడ్డికి ఓటు వేయండి అని అన్నారు. కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి ఓట్లు దండుకోవాలని చూసే నీచ రాజకీయం ఆ పార్టీలదని, దయ చేసి మా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ అభ్యర్థి, పెంచాలా శ్రీలత శ్రీనివాస్ 21 వ డివిజన్ అభ్యర్థి డాక్టర్ దండు రుషిత,మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,మేస్త్రి సంఘం అధ్యక్షుడు వేణు, మహేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకు అందని ద్రాక్షగా మారిన యూరియా

### కొంతమంది రైతులకు ఇష్టారాజ్యాంగ యూరియా అందజేత

### వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతుల ఆందోళన



రుద్రూర్, బతుకమ్మ : రైతులకు యూరి యా అందని ద్రాక్షగా మారిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులకు రుద్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘంలో యూరియా కొరత ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరిపడా యూరియా అందు బాటులో లేకపోవడంతో గురువారం రోజున గోదాం వద్ద రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత పై పలు పత్రి కలలో వార్తలు రావడంతో ఒక లారీలో 450 యూరియా బస్తాలను అధికారులు పంపి ణీ చేశారు. పెద్ద రైతులకు ఓటీపీలు లేకుండా ఇష్టారాజ్యాంగ యూ రియా అందజేస్తున్నారని, కొంతమంది రైతులకు ఓటీపీలు నమోదు చేసి కూడా యూరియా బస్తాలు ఇవ్వకపోవడంతో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద వివిధ గ్రామాల రైతులు సెక్రెటరీ పై మండిపడ్డారు. అనంతరం కొంతమంది రైతులకు ప్రైవేటు షాపులలో యూరియా బస్తాలు ఇప్పించినట్లు సమాచారం.

# రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వ వ్యవస్థకు పునాది లాంటి వారు

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వ వ్యవస్థకు పునాది లాంటివారని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.